RNI No : TELTEL/2022/85167

# పద్మక్రాంతి

(వాస్తవాలు వెలుగులోకి)

తెలుగు దినపత్రిక

సంపుటి : 03 సంచిక : 230 రంగారెడ్డి ఎడిటర్ : గంజి వెంకటేశ్ సోమవారం, ఆగష్టు 11, 2025 పేజీలు : 8 వెల: 3 రూ

Volume: 03 Issue :230 Rangareddy Editor: Ganji Venkatesh Monday, August 11, 2025 Pages:8 Price: 3/-

### ఘనంగా బట్టు కిషన్ రెడ్డి
## జన్మదిన వేడుకలు

మాడుగుల, ఆగస్టు10 (పద్మక్రాంతి)

మాజీ ఏఎంసి చైర్మన్, మాజీ ఎంపిటిసి, ప్రస్తుతం కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు కిషన్ రెడ్డి జన్మదిన వేడుకలు అంగరంగ వైభవంగా జరిపారు. ప్రతి గ్రామంలో కాంగ్రెస్ కార్యకర్తలు కేక్ కట్ చేసి బట్టు కిషన్ రెడ్డికి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి సమక్షంలో జన్మదిన వేడుక నిర్వహించారు. మాడుగుల గ్రామానికి చెందిన ఆమనగల్ మార్కెట్ కమిటీ సభ్యుడు పల్లె జంగయ్య గౌడ్, మాడుగుల మాజీ ఉపసర్పంచ్ మిద్దె రాములు బట్టు కిషన్ రెడ్డికి శాలువాతో ఘనంగా సత్కరించి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.





### బోడుప్పల్ సాయి రెసిడెన్సి కాలనీలో
## బీజేపీ జెండా ఆవిష్కరణ

**ముఖ్య అతిథులుగా పాల్గొన్న బుద్ది శ్రీనివాస్,ఏనుగు సుదర్శన్ రెడ్డి**

మేడిపల్లి,ఆగస్టు10,పద్మక్రాంతి:

బోడుప్పల్ మున్సిపల్ కార్పొరేషన్ ఈస్ట్ డివిజన్ సాయి రెసిడెన్సి కాలనీలో బజ్జూరి శ్రీనివాస్ గుప్తా ఆధ్వర్యంలో భారతీయ జనతా పార్టీ జెండా ఆవిష్కరణ కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా బిజెపి జిల్లా అధ్యక్షులు బుద్ధి శ్రీనివాస్,బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఏనుగు సుదర్శన్ రెడ్డి,బీజేవైఎం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సామల పవన్ రెడ్డి,బోడుప్పల్ మాజీ అధ్యక్షుడు గోనె శ్రీనివాస్,ఈస్ట్ డివిజన్ అధ్యక్షులు ఏర్పుల మహేష్, తదితరులు పాల్గొన్నారు.



### కాంగ్రెస్ సర్కార్ అసైన్డ్ భూములకు
# పట్టాలు ఇవ్వాలి

తెలంగాణ రాష్ట్రంలో దళిత రైతుల హారిగోస

బోడుప్పల్లో 338వ వారం అంబేద్కర్ కు జ్ఞానమాల

ఎన్నికల్లో ఇచ్చిన హామీని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నెరవేర్చాలి

– అంబేద్కర్ ఆశయ సాధన సంఘం రాష్ట్ర అధ్యక్షుడు,నత్తి మైసయ్య



మేడిపల్లి,ఆగస్టు10,పద్మక్రాంతి:

బోడుప్పల్ మున్సిపల్ కార్పొరేషన్లో అంబేద్కర్ ఆశయ సాధన సంఘం రాష్ట్ర అధ్యక్షుడు నత్తి మైసయ్య ఆధ్వర్యంలో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహానికి 338వ ఆదివారం జ్ఞానమాల ఘనంగా జరిగింది. ఈ సందర్భంగా నత్తి మైసయ్య మాట్లాడుతూ ఎన్ని ప్రభుత్వాలు మారిన తమ తలరాతలు మాత్రం మారడం లేదని,అవసరాలకు అమ్మ భవిష్యత్తులో ఉపయోగపడుతుందని భరోసా లేక తరతరాలుగా అసైన్డ్ భూములను నమ్ముకుని బతుకుతున్న తెలంగాణ రాష్ట్ర దళిత రైతుల పరిస్థితి దీనస్థితిలో ఉందని నత్తి మైసయ్య ఆవేదన వ్యక్తం చేశారు. తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఎన్నికల్లో ఇచ్చిన హామీ ప్రకారం రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న దళిత రైతులకు అసైన్డ్ భూముల పట్టాలు ఇవ్వాలని,కాంగ్రెస్ సర్కార్ పై నమ్మకం ఉందని నత్తి మైసయ్య అన్నారు.

ఈ కార్యక్రమంలో భూ పరిరక్షణ సమితి రాష్ట్ర అధ్యక్షుడు బుగ్గ మైసయ్య,రాపోలు శ్రీరాములు గరుగుల యాకయ్య,చిల్ల అంజయ్య,సవరపు బయన్న, లిక్కర్స్ ఇండియా ప్రైవేట్ లిమిటెడ్ మాజీ జనరల్ సెక్రటరీ దొంతి రమేష్ ముదిరాజ్,బంధారపు శ్రీనాథ్ తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ పోచమ్మ తల్లిని దర్శించుకున్న కొత్త కిషోర్ గౌడ్

- రాజలింగం కాలనీ పేస్-2 లో శ్రీ పోచమ్మ తల్లి విగ్రహ ప్రతిష్ట మహోత్సవాలు
- ఆలయ నిర్మాణానికి కొత్త కిషోర్ గౌడ్ 2లక్షల రూపాయలు విరాళం

మేడిపల్లి,ఆగస్టు10,పద్మక్రాంతి:




బోడుప్పల్ మున్సిపల్ కార్పొరేషన్ 15వ డివిజన్ పరిధిలోని రాజలింగం కాలనీ ఫేస్ -2 లో శ్రీ పోచమ్మ తల్లి విగ్రహ ప్రతిష్ట మహోత్సవం ఘనంగా జరిగింది. ఈ సందర్భంగా మేడ్చల్ జిల్లా కాంగ్రెస్ పార్టీ బి బ్లాక్ ప్రధాన కార్యదర్శి కొత్త కిషోర్ గౌడ్ శ్రీ పోచమ్మ తల్లిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఆలయ కమిటీ సభ్యులుగా కొత్త కిషోర్ గౌడ్ ను ఘనంగా సన్మానించి, ఆలయ నిర్మాణానికి 2 లక్షల రూపాయలు విరాళంగా ఇచ్చినందుకు కొత్త కిషోర్ గౌడ్ కు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కాలనీ అధ్యక్షుడు,ఆలయ కమిటీ చైర్మన్ రూపని రామకృష్ణ,వైస్ చైర్మన్ లు రూపని రాజు,చింతల నరసింహారెడ్డి, కోశాధికారి కృష్ణయ్య, యాదగిరి,మధుసూదన్ రెడ్డి,విటల్, ఆలయ కమిటీ సభ్యులు,కాలనీ అసోసియేషన్ సభ్యులు కాలనీవాసులు పాల్గొన్నారు.

## నాయబ్ తహసిల్దారు శివగణేష్ కుమార్ మృతి

యాదాద్రి, ఆగస్టు 10 ( పద్మక్రాంతి ప్రతినిధి) :

యాదాద్రి భువనగిరి జిల్లా స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ యూనిట్లో డిప్యూటీ తహసిల్దారుగా విధులు నిర్వహిస్తున్న శివగణేష్ కుమార్ అనారోగ్యంతో నిమ్స్ ఆసుపత్రిలో చికిత్స పొందుతూ శనివారం మృతి చెందారు. గతంలో జిల్లాలోని రాజాపేట, యాదగిరిగుట్ట, రామన్నపేట మండలాలలో నాయబ్ తహసిల్దారుగా విధులు నిర్వహించి ఇటీవల ప్రమోషన్ పై జిల్లా కలెక్టరేట్లోని ఎస్డీసీ యూనిట్లో విధులు నిర్వహిస్తున్నారు. శివగణేష్ కుమార్ కు భార్యతో పాటుగా ఒక కుమారుడు, ఒక కుమార్తె ఉన్నారు.

**మృతి పట్ల రెవెన్యూ ఉద్యోగ సంఘాల సంతాపం..**



నాయబ్ తహసిల్దార్ శివగణేష్ కుమార్ మృతి అత్యంత బాధాకరమని జిల్లా అదనపు కలెక్టర్ (రెవె-న్యూ ) జీ. వీరారెడ్డి, తెలంగాణా రెవెన్యూ సర్వీస్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షులు కొండం వెంకట్రెడ్డి అన్నారు. రెవెన్యూశాఖలో ఎలాంటి వివాదాలకు తావు లేకుండా వారు పని చేయడం మరిచి పోలే-మన్నారు. డిప్యూటీ తహసిల్దారు శివగణేష్ కుమార్ మృతి విషయం తెలియగానే రెవెన్యూ ఉద్యోగ సంఘాల నాయకులు ఆసుపత్రిలో మృతదేహాన్ని సందర్శించి ప్రగాడ సంతాపం ప్రకటించారు. కుటుంభ సభ్యులకు మనోధైర్యాన్ని కల్పించారు. సున్నిత మనస్తత్వం, విధుల పట్ల నిబద్ధత శివగణేష్ కుమార్ కే సాధ్యమని వారి మృతిని ఊహించుకోలేక పోతున్నామన్నారు. సంతాపం ప్రకటించిన వారిలో టీజీఆర్ఎస్ఏ జిల్లా ప్రధాన కార్యదర్శి పల్లవి, కోశాధికారి పీ. హరి కిషన్ రావు తదితరులున్నారు.

## శ్రీ కొండపోచమ్మ 10వ వార్షికోత్సవ ప్రత్యేక పూజలు

**అమ్మవారిని దర్శించుకున్న మాజీ కార్పొరేటర్ బింగి జంగయ్య యాదవ్**

మేడిపల్లి,ఆగస్టు10,పద్మక్రాంతి:



బోడుప్పల్ మున్సిపల్ కార్పొరేషన్ ఒకటో డివిజన్ చెంగిచెర్లలోని శ్రీ కొండ పోచమ్మ దేవస్థానంలో శ్రీ విశ్వావసునామసంవత్సరం, దక్షిణాయణం,వర్ష ఋతువు,శ్రావణ మాస కృష్ణ పక్ష పాడ్యమి తిథి ధనిష్ట తత్కాల శతభిషం నక్షత్ర యుక్త శ్రావణ ఆదివారం అమ్మవారి 10వ వార్షికోత్సవాన్ని పురస్కరించుకుని అమ్మవారికి విశేష పూజ కార్యక్రమాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా స్థానిక మాజీ కార్పొరేటర్ బింగి జంగయ్య యాదవ్ ఆలయ కమిటీ సభ్యులు ఇతర నేతలతో కలిసి అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు.

## క్రీడలకు సమాజంలో ప్రత్యేక గుర్తింపు...





- డా:రమేష్ చంద్ర..
- జిల్లా అథ్లెటిక్స్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి డాక్టర్ సోలపోగుల స్వాములు..

పద్మక్రాంతి, ఆగస్టు 9, (కల్వకుర్తి ప్రతినిధి)

ఈ నెల 30, 31 తేదీ లల్లో మహబూబ్ నగర్ జిల్లాలోని పాలమూరు యూనివర్సిటీలో గల సింథటిక్ మైదానం లో జరగబోయే 11 వ తెలంగాణ స్టేట్ జూనియర్స్ అథ్లెటిక్స్ ఛాంపియన్షిప్స్ కొరకై కల్వకుర్తి లోని జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాల మైదానంలో నిర్వహించిన జిల్లా అథ్లెటిక్స్ సెలెక్షన్స్ కి జిల్లా నలుమూలల నుంచి దాదాపు 150 మందికి పైగా క్రీడాకారులు పాల్గొన్నారని జిల్లా అథ్లెటిక్స్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి డాక్టర్ సోలపోగుల స్వాములు ఒక ప్రకటనలో తెలిపారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా డాక్టర్ కె. ఎన్ రమేష్ చంద్ర విచ్చేసి జెండా ఊపి క్రీడలను ప్రారంభించారు. తదనంతరం క్రీడాకారులను ఉద్దేశించి మాట్లాడుతూ వెనుకబడిన ప్రాంతం గా పిలవబడే కందనూలు జిల్లాలో మట్టిలో మాణిక్యాల వంటి క్రీడాకారులు ఉంటారని కావున ఎటువంటి చెడు వ్యసనాలకు పాల్పడకుండా ఆరోగ్యంగా ఉంటూ జీవితంలో అనుకున్న లక్ష్యాన్ని చేరుకోవాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో జిల్లా అథ్లెటిక్స్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి డాక్టర్ సోలపోగుల స్వాములు, సంయుక్త కార్యదర్శి పరశురామ్, వైస్ ప్రెసిడెంట్ బిక్షపతి. పీ డీ లు నిర్మల. సుభాషిణి. బాల శ్రీ. జ్యోతి. బాలు. బాలయ్య. కవిత మరియు పీ ఈ టీ లు రానా మల్లేష్. రాజు. జక్కా రాజేందర్. రమేష్ భాను ప్రకాష్ లతో పాటు తల్లిదండ్రులు టీచర్ మల్లయ్య. ఆంజనేయులు. తిరుపతయ్య. విజయ్. పర్వతాలు. రాజా మల్లేష్. లక్ష్మీ. మాజీ క్రీడాకారులు. క్రీడాభిమానులు ఉన్నారు.

## ఆపదలో అండగా నిలిచిన తోటి స్నేహితులు



- మృతుని కుమార్తె పేరు మీద రూ. 50 వేలు ఫిక్స్డ్ డిపాజిట్ చేసిన స్నేహితులు

పద్మక్రాంతి, ఆగస్టు10(యాచారం):

తమతోపాటు పదవ తరగతి వరకు కలిసి చదువుకున్న స్నేహితుడు హార్ట్ స్ట్రోక్ తో కొన్ని రోజుల క్రితం మృతి చెందాడు. 2008-09 పదవ తరగతి పూర్వ విద్యార్థుల్లో ఒకరైన యాచారం మండలంలోని చౌదర్ పల్లి గ్రామానికి చెందిన మారోజు సద్గుణ చారి కొన్ని రోజులక్రితం హార్ట్ స్ట్రోక్ తో మృతి చెందాడు. సద్గుణ చారి కి కూతురు , కుమారుడు ఉన్నారు. తోటి పూర్వ విద్యార్థులు అంతా ఏకమై తన కుమార్తె పేరు మీద రూ. 50 వేలు ది హైదరాబాద్ డిస్టిక్ కోపరేటివ్ సెంట్రల్ బ్యాంకులో 15 సంవత్సరాలుగా డబ్బులు ఫిక్స్డ్ డిపాజిట్ చేశారు. ఆదివారం రిసిప్ట్ ను సద్గుణ చారి భార్యకు అందజేశారు. దీనిపై గ్రామస్తులు హార్షం వ్యక్తం చేస్తున్నారు. స్నేహంలోనే కాదు ఆపదలో కూడా అండగా ఉంటామని నిరూపించారు.



### భారీవర్షాల కు డి 82 ప్రధాన కాలువకు గండి

పద్మక్రాంతి, ఆగస్టు 9, (కల్వకుర్తి ప్రతినిధి ):

వెల్దండ సమీపంలోని కల్వకుర్తి లిఫ్ట్ ఇరిగేషన్ పథకం యొక్క డి82 ప్రధాన కాలువ కురుస్తున్న భారీ వర్షాల కారణంగా గండి పడింది. ఈఘటనచోటు చేసుకోవడంతో సమీపంలోని వ్యవసాయ భూములలోకి పెద్ద మొత్తంలో నీరు ప్రవహించింది. దీంతో ఈప్రాంతంలోని పొలాలు మునిగిపోయాయి. వరద ప్రవాహంలో పెరుగుదల కారణంగా ఏర్పడిన ఈగండి కారణంగా అధికారులు నష్టాన్ని అంచనా వేసి, పరిస్థితిని అదుపు చేయడంతో పాటు. మరింత వరదలు రాకుండా చర్యలు తీసుకోవాలని గ్రామ ప్రజలు, రైతులు కోరారు.

RNI No : TELTEL/2022/85167
పద్మక్రాంతి
తెలుగు దినపత్రిక

# వన్ టౌన్ పోలీసుల ముందస్తు బద్రతా తనిఖీలు.




**పద్మక్రాంతి, ఆగస్టు 10, ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లా బ్యూరో/ మిడ్జిల్ :**



మహబూబ్ నగర్ జిల్లా ఎస్పీ డి.జానకి, ఐపీఎస్ ఆదేశాల మేరకు, వన్ టౌన్ పోలీస్ స్టేషన్ పరిధిలో ఇన్స్పెక్టర్ అప్పయ్య ఆధ్వర్యంలో ఆగస్టు 15 స్వాతంత్ర్య దినోత్సవం, వినాయక చవితి సందర్భంగా ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ముందస్తు భద్రత చర్యలలో భాగంగా ప్రత్యేక తనిఖీలు చేపట్టారు. ఈ తనిఖీ లో క్లాక్ టవర్, పుట్నాల బట్టి, రామ్ మందిర్, పాన్ చౌరస్తా, తూర్పు కమాన్, ట్యాంక్ బండ్ ప్రాంతాల్లోనీ హెూటళ్లు, టీ స్టాళ్లు, పాన్ షాపులలో స్పెషల్ పార్టీ బృందాలు ,డాగ్ స్క్వాడ్ సహాయంతో తనిఖీలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఇన్స్పెక్టర్ అప్పయ్య మాట్లాడుతూ.. ప్రజలు భద్రతా నియమాలను పాటించి శాంతి భద్రతలకు సహకరించవలసిందిగా విజ్ఞప్తి చేశారు. స్వాతంత్ర్య దినోత్సవం రోజు బైకులపై పెద్ద పెద్ద శబ్దాలు చేస్తూ ర్యాలీ చేసిన చట్టరీత్య చర్యలు తీసుబడునని తెలిపారు.ఈ కార్యక్రమంలో వన్ టౌన్ ఇన్స్పెక్టర్ అప్పయ్యతో పాటు ఎస్సైలు సీనయ్య, రషీద్, సిబ్బంది, స్పెషల్ పార్టీ సభ్యులు రుద్ర డాగ్ హాజరయ్యారు.

# బీసీల రిజర్వేషన్లకు ఆరాధ్యుడు శివశంకర్..

**ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లా అధ్యక్షుడు మోడల శ్రీనివాస్ సాగర్.**



**పద్మక్రాంతి, ఆగస్టు10, ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లా బ్యూరో/ మిడ్జిల్ :**

బీసీల రిజర్వేషన్ల ఆరాధ్యుడు, దేశవ్యాప్తంగా బీసీలు రిజర్వేషన్ ఫలాలు అనుభవిస్తున్నారంటే ఇందుకు ప్రధాన కారకుడు భారత సామాజిక న్యాయ శిఖరం, పి. శివ శంకర్ అని బీసీ సమాజ్ రాష్ట్ర కార్యదర్శి ఎం.శ్రీనివాస్ సాగర్ అన్నారు.

బీసీ సమాజ్ ఉమ్మడి జిల్లా కార్యాలయంలో శివశంకర్ చిత్రపటానికి వివిధ కుల సంఘ పెద్దలు, బీసీ విద్యార్థి సంఘం నాయకులతో కలిసి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..మండల కమిషన్ రిపోర్టును సుప్రీంకోర్టులో వీగిపోకుండా అమలు అయ్యేవిధంగా కృషి చేసిన గొప్ప న్యాయనిపుణుడు శివశంకర్ అని అన్నారు. పార్టీ పిరాయింపుల చట్టం అమలు అవుతుందంటే అది శివశంకర్ పుణ్యమేనని ఆయన కొనియాడారు. ఈకార్యక్రమంలో పద్మశాలి సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు సారంగి లక్ష్మీకాంత్, జాంద్ర సంఘం జిల్లా అధ్యక్షుడు మహేందర్, నాయి బ్రాహ్మణ సంఘ పట్టణ అధ్యక్షుడు అశ్విని సత్యం, తెలంగాణ ఉద్యమకారుల సంఘం మహబూబ్ నగర్ జిల్లా అధ్యక్షుడు కె.శివన్న, బీసీ సమాజ్ ఉమ్మడి జిల్లా ఉపాధ్యక్షుడు సత్యనారాయణ సాగర్, పద్మశాలి సంఘం జిల్లా ప్రచార కార్యదర్శి సుకుమార్, బీసీ విద్యార్థి సంఘం మహబూబ్ నగర్ జిల్లా అధ్యక్షుడు దోమ వెంకటేష్, మహబూబ్ నగర్ వనజీవి రామానంద్, పాలమూరు యూనివర్సిటీ బీసీ విద్యార్థి సంఘ అధ్యక్షుడు తాయప్ప, నాయకులు వేణు గౌడ్, రామ్మోహన్, తదితరులు పాల్గొన్నారు.

# షిస్ర క్లోసెట్ బొటిక్ ను ప్రారంభించిన సినీ నటి దక్ష నాగర్కర్

**పద్మక్రాంతి, ఆగస్టు 10, ( సంగారెడ్డి జిల్లా ప్రతినిధి ):**



సంగారెడ్డి పట్టణంలోని బై పాస్ రోడ్డులోని బాలాజీ నగర్ అపోలో ఫార్మసీ పక్కన నూతనంగా ఏర్పాటు చేసిన షిస్ర క్లోసెట్ బోటిక్ ను సినీ నటి దక్ష నాగర్కర్ ప్రారంభించారు. అనంతరం ఆమె ఫోటోలకు ఫోజులిచ్చారు. అభిమానులతో సెల్ఫీలు దిగుతూ సందడి చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ... హైదరాబాద్ వెళ్లే అవసరం లేకుండా అన్ని రకాల కలెక్షన్స్ అందుబాటులోకి వచ్చాయన్నారు. బోటిక్ ను ప్రారంభించడం ఆనందంగా ఉన్నదని తెలిపారు. ప్రారంభోత్సవ వేళ బొటిక్ పేరుపొందిన ప్రముఖులతో సందడిగా మారింది. సంగారెడ్డిలో అందుబాటులోకి రావడంతో మగువల ఆనందానికి అవధులు లేవని చెప్పవచ్చని నిర్వాహకులు తెలిపారు. సరసమైన ధరలకే వీటిని అందిస్తామని బొటిక్ నిర్వాహకులు తెలిపారు. ప్రారంభోత్సవ కార్యక్రమంలో షిస్ర నిర్వాహకులు శ్రావణి రెడ్డి, బంధుమిత్రులు, శ్రేయోభిలాషులు తదితరులు పాల్గొన్నారు.





# నంది వనపర్తి లో అంగరంగ వైభవంగా మల్లన్న స్వామి బోనాల ఉత్సవాలు

**పద్మక్రాంతి, ఆగస్టు 10 (యాచారం):**

మండల పరిధిలోని నంది వనపర్తి గ్రామంలో యాదవ సంఘం ఆధ్వర్యంలో మల్లన్న స్వామి బోనాలు శివశక్తుల పూనకాలు పోతురాజుల విన్యాసాలతో అంగరంగ వైభవంగా జరిగాయి.ఈ ఉత్సవాలకు మాజీ ఎంపీపీ రాచర్ల వెంకటేశ్వర్లు, బిఎన్ రెడ్డి ట్రస్ట్ చైర్మన్ చంద్ర శేఖర్ రెడ్డి, కాంగ్రెస్ నాయకులు ముద్దెడ్ల వెంకట్ రెడ్డి, హాజరయ్యారు. ఈ సందర్భంగా యాదవ సంఘం నాయకులు వారిని శాలువాతో ఘనంగా సత్కరించారు. మల్లన్న స్వామి ఆశీస్సులు గ్రామం పై ఎల్లవేళలా ఉండాలని వేడుకున్నామని అన్నారు. ఈ కార్యక్రమంలోమాజీ సర్పంచ్ రాయికంటి విజయ్ కుమార్, యాదవ సంఘం నాయకులు రెడ్డి మోని సత్యనారాయణ, రవి,జెనిగే వెంకటేష్, ఒంగురి మల్లేష్ , ఒంగురి సాయి, పంతం మహేందర్,పంతం సాయికిరణ్ , సైతాన్ కృష్ణ ,సైతాన్ బాలరాజు, సైతాన్ శేఖర్, యాదవ సంఘం నాయకులు పాల్గొన్నారు.

# అచ్చంపేట మాజీ ఎమ్మెల్యే గువ్వల బాలరాజు బీజేపీలో చేరిక.



**పద్మక్రాంతి, ఆగస్టు 10, ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లా బ్యూరో/ మిడ్జిల్ :**

అచ్చంపేట మాజీ ఎమ్మెల్యే గువ్వల బాలరాజు ఆదివారం బీజేపీలో చేరారు. హైదరాబాద్లోని బీజేపీ రాష్ట్ర కార్యాలయంలో జరిగిన ప్రత్యేక కార్యక్రమంలో రాష్ట్ర అధ్యక్షులు రామ్ చందర్ రావు బిజెపి కండువా కప్పి బీజేపీలోకి ఆహ్వానించారు, బీజేపీ ప్రాథమిక సభ్యత్వాన్ని గువ్వల బాలరాజుకు అందజేశారు. ఈ సందర్భంగా బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు రామచందర్ రావు మాట్లాడుతూ.. గువ్వల బాలరాజు గతంలో తెలంగాణ ఉద్యమాలలో కీలకపాత్ర పోషించి, ప్రజల హక్కుల కోసం పోరాడిన నేతగా గుర్తింపు పొందారన్నారు. అచ్చంపేట నియోజకవర్గ అభివృద్ధికి ఎంతో కృషి చేశారని పేర్కొన్నారు. గ్రామీణ ప్రాంతాల అభివృద్ధి, సాగునీటి ప్రాజెక్టులు, రహదారులు, విద్యా సంస్థలు, వృత్తి అభివృద్ధి కార్యక్రమాల ద్వారా నియోజకవర్గాన్ని ముందుకు తీసుకెళ్లడంలో ఆయన కీలకపాత్ర వహించారన్నారు. బీజేపీలో చేరడం ద్వారా గువ్వల బాలరాజు తెలంగాణలోని అభివృద్ధికి, ప్రత్యేకించి అచ్చంపేట ప్రాంతానికి మరింత శక్తి, స్థైర్యం తీసుకువస్తారని బిజెపి రాష్ట్ర నాయకులు అభిప్రాయపడ్డారు. ఈ కార్యక్రమంలో బీజేపీ నాగర్ కర్నూల్ జిల్లా ముఖ్య నేతలు పాల్గొన్నారు.

### ఉద్యమ నేత ఆచారిని

# విమర్శిస్తే ఖబర్దార్



**మాడుగుల,ఆగస్టు 10 (పద్మక్రాంతి)**

ఉద్యమ నేత ఆచారిని చిల్లరగాళ్లు విమర్శిస్తే ఖబర్దార్ అని బిజెపి రంగారెడ్డి జిల్లా దళిత మోర్చా ఉపాధ్యక్షుడు పల్లేటి జగన్ హెచ్చరించారు. ఆదివారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ. కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన ఆరు గ్యారెంటీ లను అమలు చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఆచారి మాడుగుల మండల ప్రజలకు ఎన్నో సేవా కార్యక్రమాలు చేశారని గుర్తు చేశారు. ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి తెలంగాణ ఉద్యమంలో పాల్గొన్న దాఖలు ఉన్నాయని ఎద్దేవా చేశారు. కాంగ్రెస్ నాయకులు మాట్లాడడానికి సిగ్గుండాలి అని హెచ్చరించారు. కార్యక్రమంలో ఆది మల్ల గిరి, దామర్ల అశోక్, ఎరుకలి కాటన్ గౌడ్, సిరగోని జంగయ్య, ప్రధాన కార్యదర్శి మెట్టు శ్రీనివాస్ గౌడ్, దోనాదుల శ్రీనివాస్, జక్కుల జంగయ్య యాదవ్, ఈర్లపల్లి మధు తదితరులు పాల్గొన్నారు.

### రైతు బీమా పథకానికి

# దరఖాస్తు చేసుకోండి

- ఆగస్టు 13 వరకు అవకాశం
- వ్యవసాయాధికారిణి అనురాధ

**పద్మక్రాంతి ఆసస్టు 10 ( రాజేంద్రనగర్, ప్రతినిధి):**



రైతు బీమా పథకం కోసం రైతులు దరఖాస్తు చేసుకోవాలని ప్రభుత్వ ఆవకాశం కల్పించినట్టు మొయినాబాద్ మండల వ్యవసాయాధికారిణి అనురాధ తెలిపారు. మోయినాబాద్ వ్యవసాయ విభాగం ఆధ్వర్యంలో, అన్ని గ్రామాల రైతులు 2025 సంవత్సరానికి బీమా కోసం 2025 సంవత్సరపు పంటల పాస్‌బుక్స్ ఆధారంగా దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. రైతు బీమా పథకానికి 18 నుంచి 59 సంవత్సరాల మధ్య వయస్సు ఉన్న రైతులే మాత్రమే అర్హులు అని తెలిపారు. దరఖాస్తు చేసే అర్హులు పాస్‌బుక్, ఆధార్‌కార్డ్, నామినీ ఆధార్‌కార్డ్ వివరాలతో మండలంలో ఉన్న వ్యవసాయ విభాగ అధికారి వద్దకు నేరుగా అందజేయాలని తెలిపారు. ఈ నెల 13 తేదీ వరకు దరఖాస్తు చేసుకోవడానికి చివరి అవకాశం ఉందని చెప్పారు. ఇంతకుముందు దరఖాస్తు చేసిన రైతులు ఎలాంటి సవరణలు ఉంటే, వాటిని కూడా చేసుకోవాలని తెలిపారు.కొత్త నామినీ మార్పు చేసుకోవచ్చని చెప్పారు. రైతులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆమె సూచించారు.

# ఎస్‌బీఐకి జాక్‌పాట్.. కోటి రూపాయల పెట్టుబడితో రూ.7,800 కోట్ల లాభం.

- ఎన్ఎస్‌డీఎల్‌లో పెట్టుబడితో ఎస్‌బీఐకి భారీ జాక్‌పాట్.
- రూ.1.20 కోట్ల పెట్టుబడి విలువ రూ.7,801 కోట్లకు చేరిక.
- కేవలం మూడు రోజుల్లోనే 6,50,000 శాతం రాబడి.
- స్టాక్ మార్కెట్ లిస్టింగ్ తర్వాత షేరు ధరలో భారీ పెరుగుదల.
- ఐడీబీఐ, ఎన్ఎస్ఈ, హెచ్‌డీఎఫ్‌సీ బ్యాంకులకు కూడా భారీ లాభాలు.

**హైదరాబాద్ ఆగస్టు 10, (పద్మక్రాంతి ప్రతినిధి):**




దేశంలోని అతిపెద్ద ప్రభుత్వ రంగ బ్యాంక్ అయిన స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా (ఎస్‌బీఐ)కు ఊహించని జాక్‌పాట్ తగిలింది. నేషనల్ సెక్యూరిటీస్ డిపాజిటరీ లిమిటెడ్ (ఎన్ఎస్‌డీఎల్)లో పెట్టిన చిన్న పెట్టుబడి, ఇప్పుడు ఆ బ్యాంకుకు సిరుల పంట పండించింది. కేవలం రూ.1.20 కోట్లతో కొనుగోలు చేసిన వాటా విలువ, స్టాక్ మార్కెట్‌లో లిస్ట్ అయిన మూడంటే మూడు రోజుల్లోనే ఏకంగా రూ.7,801 కోట్లకు చేరడం సంచలనం సృష్టిస్తోంది. ఎన్ఎస్‌డీఎల్ కంపెనీ ఆగస్టు 8న స్టాక్ మార్కెట్‌లో అరంగేట్రం చేసింది. ఇష్యూ ధర రూ.800 కాగా, 10 శాతం ప్రీమియంతో రూ.880 వద్ద లిస్ట్ అయింది. అప్పటి నుంచి వెనుదిరిగి చూడని ఈ షేరు, కేవలం 72 గంటల్లోనే రూ.1,300.30 స్థాయికి దూసుకెళ్లింది. దీంతో ఇష్యూ ధరతో పోలిస్తే 62.5 శాతం వృద్ధి నమోదైంది. ఈ భారీ లాభాలతో అందరికంటే ఎక్కువగా లబ్ధి పొందింది ఎస్‌బీఐ. చాలా సంవత్సరాల క్రితం, ఎస్‌బీఐ కేవలం రూ.2 చొప్పున 60 లక్షల ఎన్ఎస్‌డీఎల్ షేర్లను కొనుగోలు చేసింది. దీని కోసం అయిన ఖర్చు కేవలం రూ.1.20 కోట్లు మాత్రమే. నేడు ఆ వాటా విలువ రూ.7,801.80 కోట్లకు పెరిగింది. అంటే, ఎస్‌బీఐకి కాగితాలపైనే (పేపర్ ప్రాఫిట్) రూ.7,800.60 కోట్ల లాభం వచ్చినట్టు. ఇది దాదాపు 6,50,050 శాతం రాబడి కావడం గమనార్హం. ఎస్‌బీఐతో పాటు ఇతర బ్యాంకులు కూడా భారీ లాభాలను ఆర్జించాయి. ఐడీబీఐ బ్యాంక్ కూడా రూ.2 చొప్పున రూ.5.99 కోట్లతో కొన్న వాటా విలువ ఇప్పుడు రూ.3,898 కోట్లకు చేరింది. యూనిట్ ట్రస్ట్ ఆఫ్ ఇండియా (ఎస్‌యూయూటీఐ) రూ.2.04 కోట్లతో కొన్న షేర్ల విలువ రూ.1,332 కోట్లకు పెరిగింది. నేషనల్ స్టాక్ ఎక్స్ఛేంజ్ (ఎన్ఎస్ఈ) రూ.12.28 చొప్పున పెట్టిన రూ.36.84 కోట్ల పెట్టుబడి, ఇప్పుడు 105 రెట్లు పెరిగి రూ.3,900 కోట్లకు చేరింది. అదేవిధంగా, హెచ్‌డీఎఫ్‌సీ బ్యాంక్ రూ.150.54 కోట్ల పెట్టుబడిపై రూ.1,507 కోట్ల లాభం పొందగా, యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా రూ.2.66 కోట్ల పెట్టుబడిపై రూ.664 కోట్ల లాభాన్ని ఆర్జించింది. మొత్తంగా ఎన్ఎస్‌డీఎల్ లిస్టింగ్ దాని ప్రారంభ పెట్టుబడిదారులకు కనకవర్షం కురిపించింది.

# జాతీయ ఎస్సి కమిషన్ సభ్యులు వడ్డేపల్లి రాంచందర్ కు స్వాగతం.



**కొమరం భీమ్ ఆసిఫాబాద్, ఆగస్టు 10, (పద్మక్రాంతి ప్రతినిధి):**

కొమరం భీమ్ ఆసిఫాబాద్ జిల్లా కాగజనగర్ కు జాతీయ ఎస్సి కమిషన్ సభ్యులు వడ్డేపల్లి రాంచందర్ రాకతో కొమరం భీమ్ ఆసిఫాబాద్ జిల్లా దళిత జాతి కార్మికులు వారికి ఉన్న అనేక సమస్యలు తెలుపుటకు సిద్ధంగా ఉన్నారు. నందిరానగర్ లో పత్రిక విలేకరుల సమావేశంలో వడ్లూరి రమేష్ ,మల్లేష్, బోయిన సురేందర్, గుండు తిరుపతి మాట్లాడారు. ఉద్యోగాలు లేక, ఉన్న ఉద్యోగంలో జీతాలు సరిగా అందక ప్రైవేటికరణలో ఉద్యో గుల బ్రతుకులు భారంగా గడుపుతున్నారన్నారు. ఎనకబడ్డ జిల్లాలో బొగ్గు బావులు లేక నిరుద్యోగ యువకులు ఉన్నత చదువులు చదివినా కూడా ఆత్మబిమానం చంపుకొని ఉన్నామని గోడు వెళ్ళబుచుకొనుటకు సిద్ధంగా ఉన్నామని తెలిపారు. బొగ్గు వనరులు పుస్కాలంగా ఉన్నా ప్రాంతంలో బొగ్గు బావులను ప్రారంభించి ఉద్యోగాలు కల్పించాలని అన్నారు. దళిత హక్కుల పోరాటయోధుడు సీనియర్ నాయకులు సింగరేణి బి పి ఏ ఏరియా ఎస్సి వెల్ఫేర్ అసోసియేషన్ ఉపాధ్యక్షలు భూడిది గోపాలకృష్ణ ప్రభుత్వ అధికారులను కోరారు. అలాగే తెలంగాణ పోరాటంలో హామీలు ఇచ్చిన నాయకులు, అధికారం కొరకు మాత్రమే తప్ప నీరుద్యోగుల కోసం చూడటంలేదుని అన్నారు. దాదాపు ఎనిమిది బొగ్గు బావులు మూతపడి ఉద్యోగాలు పోయి ఎన్నో కుటుంబాలు రోడ్డు మీద పడ్డాయని అన్నారు. తిర్యాణి మండలంలోని దేవులగూడ గ్రామ పంచాయితీ లోని అడవిలో ఎస్సి మాదిగ కులాలు దాదాపు రెండు వందల సంవత్సరాలుగా 130 కన్నా ఎక్కువ కుటుంబాలు నివాసం ఉంటున్నాయని పేర్కొన్నారు. వ్యవసాయం, అడవి తల్లి వనరులతో జీవనం సాగిస్తున్నారని అన్నారు. సింగరేణి వారి భూములు తీసుకొని వారిని నడిరోడ్డున పాడవేసిందని అన్నారు. ఇంటికి ఒకరికి ఉద్యోగం ఇవ్వాలని గిరిజనుల లాగానే మాబ్రతుకులు అడవిలో వారి కన్నా దారుణం అని, మేధావులు అధికారులు గమనించాలని కోరారు. పద్మశ్రీ మందకృష్ణ మాదిగను కలసి సమస్యలను తెలుపుతామన్నారు. సింగరేణిలో భూములు కోల్పోయిన వారికీ న్యాయం జరిగేవరకు పోరాడుతామని అన్నారు. బెల్లంపల్లి ఏరియాలో పర్మినెంట్ కార్మికులు కొంత మందితో నడిపిస్తున్న ఓపెన్ కాస్ట్ లో మిగతా కాంట్రాక్ట్ వారితో ఎక్కువ గంటలు పని చేపిస్తున్నారని ఆరోపించారు. ఎన్నో ఏళ్లుగా ఈ ప్రాంతం వారీకి కాకుండా ఇతర రాష్ట్రాల వారు ప్రైవేట్ కంపెనీలో ఉద్యోగంలో ఉంటున్నారన్నారు. జాతీయ ఎస్ సి కమిషనర్ సభ్యులు ని కోరానున్నాము అని అన్నారు. కావున కొమరం భీమ్ ఆసిఫాబాద్ జిల్లాలోని దళిత ముఖ్య నాయకులు తప్పక రాగలరని అన్నారు.